
బోయిగూడ ఐడీహెచ్‌కాలనీలో మూడో నంబర్ బ్లాక్ వద్ద శ్రీమహాశక్తి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23వ వార్షిక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుడు. – బన్సీలాల్‌పేట్

# జయములివ్వు.. బొజ్జ గణేశా

నాయకులు.. వినాయకులు


మోడల్‌కాలనీ గణేశ్ మండపంలో నృత్యాంజలి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ చిన్నారులచే భరతనాట్య ప్రదర్శన – అమీర్‌పేట్

- ఘనంగా పూజలందుకొన్న మూషిక వాహనుడు
- నందమూరినగర్‌లో పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీగణేశ్
- గాంధీ దవాఖానలో టీఎన్జీవో ఆధ్వర్యంలో సూపరింటెండెంట్, వైద్యుల పూజలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 9: వినాయక చవితి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకొంటున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్‌మండి, అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, బౌద్ధనగర్ డివిజన్లలో మూడోరోజు గణనాథులు పూజలు అందుకొంటున్నారు. వినాయక భక్తి పాటలు మార్మోగుతున్నాయి. కార్యక్రమంలో నిర్వాహకులు మద్దెర్ల సృజన్‌కుమార్, శ్రీకర్, సూర్య, వెంకట్‌రాజ్, మద్దెర్ల సాత్విక్, సోను, వంశీ, అజయ్, మద్దెర్ల శ్రీనిధి, సమన్విత, సిద్దీక్ష, శకుంతల, కళ్యాణ్ పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి మధురానగర్‌కాలనీలో మేకల కీర్తిహర్ష కిరణ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. అనిత, అనూష, కళావతి, శోభ, సరోజ, నీరజ, నాగమణి, యాదమ్మ, శాంతి, నవనీత, అనంత లక్ష్మి, మౌనిక, రేణుక, లత పాల్గొన్నారు.

### నందమూరినగర్‌లో ఎమ్మెల్యే..

మారేడ్‌పల్లి: ఆరో వార్డు నందమూరినగర్‌లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ గణనాథుడికి పూజలు చేశారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ ఘనంగా నిర్వహించుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం గణనాథుడి మండపాలకు ఉచితంగా విద్యుత్ ఇస్తుందని నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో లిఖేశ్, తరుణ్, శరత్ పాల్గొన్నారు.

### బోయిన్‌పల్లిలో పూజలు..


బొల్లారం: కంటోన్మెంట్ ఒకటో వార్డు పరిధి బోయిన్‌పల్లిలోని పలు మండపాల వద్ద బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి సోమవారం గణనాథులకు పూజలు చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఆయనను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.


### బేగంపేట్‌లో..

బేగంపేట్: బేగంపేట్‌లోని ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ సందర్శించి పూజలు చేశారు. కార్యక్రమంలో బేగంపేట్ కాంగ్రెస్ నాయకులు విశాల్‌సుదం, కృష్ణ, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.


గాంధీ దవాఖానలో టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో పూజల్లో పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, ఆర్‌ఎంఓ డాక్టర్ శేషాద్రి, టీఎన్‌జీఓ అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి ప్రసన్న, శ్రావణ్, జనార్దన్, విశ్వనాథ్, సరళాబాయి, భావనసింగ్, విజయలక్ష్మి, ఏఓ పద్మిని, మెడికల్ ఫోరం కార్యదర్శి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. – బన్సీలాల్‌పేట్


నందమూరినగర్ మండపంలో వినాయకుడికి పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేశ్, తదితరులు


సీతాఫల్‌మండి మధురానగర్ కాలనీలోని పూజలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు


బోలక్‌పూర్‌లో మల్లన్న గుడి వద్ద భవాని యంగ్ స్టార్స్ ఏర్పాటు చేసిన వేంకటేశ్వర స్వామి రూపంలో కొలుదీరిన వినాయకుడు అందరిని ఆకట్టుకుంటున్నాడు. – బన్సీలాల్‌పేట్


బేగంపేట్ మండపంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న కోట నీలిమ


వారాసిగూడలో భజరంగ్ ఏవెన్యూ అపార్ట్‌మెంట్‌లో పూజలందుకొంటున్న గణేశుడు


బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిని సత్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు


శివబాగ్‌లోని బీటెల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశ్ మండపం వద్ద అన్నదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఎన్. శేషుకుమారి. – అమీర్‌పేట్






## శ్మశానవాటిక పనులకు విరాళం


ట్రస్ట్ అధ్యక్షుడు సురేందర్ పాల్ సింగ్‌కు చెక్కు అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

బొల్లారం, సెప్టెంబర్ 9: తిరుమలగిరిలోని హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులకు న్యూబోయిన్‌పల్లిలోని మధుపాల ఎన్‌క్లేవ్ సంక్షేమ సంఘం రూ.10 లక్షల విరాళం అందించారు. సోమవారం కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో శ్మశానవాటికలో మరుగుదొడ్లు, స్నానాల గదుల మరమ్మతు కోసం స్వర్గ్ వాటిక ట్రస్ట్ అధ్యక్షుడు సురేందర్ పాల్ సింగ్‌కు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో వనం రవీందర్‌రెడ్డి, మర్రి దుష్యంత్‌రెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్సీగుట్టలో కార్పొరేటర్ పర్యటన


పార్సీగుట్టలో అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 9: పార్సీగుట్ట ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను వెంటనే అధికారులతో కలిసి పరిష్కరిస్తామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ హామీ ఇచ్చారు. సోమవారం పార్సీగుట్ట ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యటించారు. నీటి సమస్య, నూతన రోడ్డును నిర్మించాలని స్థానికులు ఆమెను కోరగా అధికారులతో సందర్శించి త్వరలోనే నూతన సీసీరోడ్డుకు ప్రతిపాదన పెట్టి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. లోప్రెజర్ వాటర్ లైన్‌ను పరిశీలించి త్వరగా సమస్యను గుర్తించి పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు విద్యాసాగర్, మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్, వాటర్‌వర్క్స్ మేనేజర్ ప్రియాంక, జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట మహిళా పీఎస్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

బేగంపేట, సెప్టెంబర్ 9: బేగంపేట మహిళా పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఓ వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. పోలీసులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం. తుకారాంగేట్‌కు చెందిన అఖిల్, సరిత దంపతులు. అఖిల్ ఆటో డ్రైవర్. మద్యానికి బానిసైన అతడు నిత్యం భార్యను వేధిస్తూ చిత్రహింసలు పెడుతున్నాడు. వేధింపులు భరించలేక సరిత గతంలో తుకారాంగేట్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు బేగంపేట మహిళా పీఎస్‌కు కౌన్సెలింగ్ కోసం పంపించారు. అయినప్పటికీ అఖిల్‌లో మార్పు రాలేదు. కేసు కోర్టు వరకు వెళ్లింది. కేసు నడుస్తుండగానే భార్యను తిరిగి వేధించడం మొదలుపెట్టాడు. దీంతో సరిత సోమవారం బేగంపేట మహిళా పోలీసులను ఆశ్రయించింది. పోలీస్‌స్టేషన్‌కు అఖిల్‌ను పిలిపించి ప్రశ్నిస్తుండగా.. అప్పటికే మద్యం సేవించిన అతడు, మత్తులో తనతో పాటు తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు. పోలీసులు వెంటనే మంటలార్పి చికిత్స నిమిత్తం అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అఖిల్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తనకు భర్త నుంచి రక్షణ కావాలని సరిత కోరినట్టు పోలీసులు తెలిపారు.

## భవనంపై నుంచి దూకి మహిళ ఆత్మహత్య

బేగంపేట్, సెప్టెంబర్ 9: ఆరో అంతస్తు నుంచి కిందికి దూకి మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన సోమవారం బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. కేరళకు చెందిన రంజిత (40) తన భర్త, ఇద్దరు కూతుళ్లతో కలిసి హైదరాబాద్‌కు వచ్చారు. నాలుగు నెలల క్రితం బేగంపేట్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో రెండో అంతస్తులో ఫ్లాట్ అద్దెకు తీసుకొని ఉంటున్నారు. భర్త లింగంపల్లిలోని ఓ ప్రైవేట్ బ్యాంకులో పని చేస్తున్నారు. ఇద్దరు కూతుళ్లు చదువుకుంటున్నారు. సోమవారం ఉదయం ఆమె భవనం ఆరో అంతస్తు పైకి వెళ్లి అక్కడి నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు రంజిత మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా రంజిత తల్లి ఇటీవల కేరళలో మృతి చెందింది. అప్పటి నుంచి రంజిత మానసికంగా బాధపడుతున్నట్టు పోలీసులు గుర్తించారు. మానసిక ఒత్తిడి కారణంగా ఆమె ఆత్మహత్యకు పాల్పడిందా? మరేదైనా కారణముందా అనే కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పేరుకుపోయిన వ్యర్థాలు



కంటోన్మెంట్ ఎనిమిదో వార్డులోని బొల్లారం రిసాలబజార్‌లో చెత్తకుండీ వద్ద అధ్వాన్నమైన పరిస్థితి నెలకొంది. కొన్ని రోజులుగా కంటోన్మెంట్ పారిశుధ్య సిబ్బంది చెత్తను తొలగించడం లేదు. దీంతో దుర్వాసన రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంటోన్మెంట్ సిబ్బంది చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. – బొల్లారం

## స్ఫూర్తిదాయకంగా 'యురేకా' చర్చలు

అమీర్‌పేట్, సెప్టెంబర్ 9: పరిశ్రమల నిర్వహణలో అవలంభిస్తున్న స్ఫూర్తిదాయకమైన దృక్కోణాలను విద్యార్థులకు వివరిస్తూ నిర్వహించిన 'యూరేకా చర్చలు' స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. సోమవారం బేగంపేట్ సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల ఇన్నోవేషన్ హబ్ యూరేకా ద్వారా కలర్‌ప్లాస్ పాలియాడిటివ్స్ ఎల్ఎల్‌పీ వ్యవస్థాపకుడు కమలేశ్ గుప్తా, జేజీఐ స్కూల్స్ సీఈవో డాక్టర్ చంద్రశేఖర్, హేసా ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకుడు వంశీ ఉదయగిరి తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ఈవెంట్ అధ్యక్షులు నిధిప్రభు, ఉపాధ్యక్షులు జుహానీ జైన్ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ప్రశ్నలకు సమాధానాల సెషన్‌ను నిర్వహించారు.


చర్చల్లో పాల్గొన్న అతిథులు

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 9: అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం వెస్ట్ బెంగాల్‌కు చెందిన గోపాల్ మజ్ముదర్ (51) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంత కాలంగా ఇతను క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. నగరంలోని ఎఐజీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రైల్లో సికింద్రాబాద్‌కు చేరుకున్నాడు. అనంతరం రైలు దిగి ప్లాట్ ఫారం నంబర్-9లో సృహకోల్పోయాడు. 108 అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది ధ్రువీకరించారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### రైల్వే ఉద్యోగి అరెస్ట్

వెంగళరావునగర్: యువతిని వేధించిన రైల్వే ఉద్యోగిని పోలీసులు అరెస్ట్ చేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం ఇంజినీర్స్‌కాలనీలో యువతిపై ఓ వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించగా బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. సీసీ పుటేజ్‌లో నిందితుడిని గుర్తించారు. మధురానగర్ మెట్రోస్టేషన్ వద్ద బైక్ పార్క్ చేసినట్టు గమనించారు. నిందితుడు వెంకట్‌గిరికి చెందిన సయ్యద్ షకూర్‌గా గుర్తించగా, వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో బుకింగ్ క్లర్క్‌గా పనిచేస్తుంటాడని తేలింది. షకూర్‌ను సోమవారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## 5 గ్రాముల డ్రగ్స్ పట్టివేత

సిటీబ్యూరో, సెప్టెంబర్ 9 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 5 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. రావిశెట్టి సత్యశివ కుమార్, చుక్కల జ్యోతి కిరణ్ బైక్‌పై డ్రగ్స్ విక్రయించేందుకు ప్రయత్నించగా.. సమాచారం అందుకున్న హైదరాబాద్ డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శిరీష తన బృందంతో కలిసి బల్కంపేట ప్రాంతంలో నిందితులను పట్టుకుని తనిఖీ చేశారు. కాగా వారి వద్ద 5గ్రాముల ఎండీఎంఏ లభించింది. దీంతో నిందితులిద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. కారంశెట్టి వెంకటసాయి దిలీప్ అనే వ్యక్తి సూచన మేరకు అతడు చెప్పిన వారికి తాము డ్రగ్స్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. తమకు దిలీప్ కొంత కమీషన్ చెల్లిస్తాడని నిందితులు ఆబ్కారీ అధికారుల విచారణలో వెల్లడించారు.



## లక్ష రుద్రాక్షలతో మహాగణపతికి పూజ

ఖైరతాబాద్, సెప్టెంబర్ 9: ఖైరతాబాద్‌లో కొలువుదీరిన సప్తముఖ మహాశక్తి గణపతికి సోమవారం రాత్రి లక్ష రుద్రాక్షలతో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడికి అభినందనలు



బొల్లారం, సెప్టెంబర్ 9: పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌గౌడ్‌ను ఆయన కార్యాలయంలో సోమవారం బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ కలిసి శాలువాతో సత్కరించి శుభాకంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, సిరాజ్, షకీబ్ తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్: టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లం రమేశ్, పాండుగౌడ్, శ్రీనివాస్, మహేశ్, సునీల్, లక్ష్మణ్ పుగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.




**PUBLIC NOTICE**

The General Public is hereby informed that SRI.DHIRAJ KUMAR KHETAN, C/o SRI. SALASAR BAJAJ AGROTECH P LTD.1-8-303/27, Khetan Towers 1st Floor PG Road Sindhi Colony, Laxmi Vilas Bank Building, SECUNDERABAD, Hyderabad, Sub District Telangana State., that she is the absolute Owner and Possessor of all that the House bearing Municipal No. 1-8-32/60/A (Old No. 1-8-31 to 41 & 131 to 141) on Plot No. 53 (Old No. 60/A) PTI Nos. 1180113072, 1180111784, 1180111944 & 1180111785) admeasuring 193 Sq. Yards (Actual area 191 Sq. Yards ) out of 216 Sq. Yards along with constructed area of the Eastern Portion of Mulgi in the Ground Floor admeasuring 650 Sq. Feet, First Floor, admeasuring 1470 Sq. Feet, Second Floor admeasuring 1470 Sq. Feet, and Third Floor admeasuring 1470 Sq. Yards situated at Bapu Bagh Colony, Penderghast Road, Secunderabad Telangana State, and he lost the Prior Sale Deed and Agreement of Sale Cum General Power of Attorney of the above stated property being Sale Deed Doc. No. 10586/2018, dated.26-01-2018 and AGPA Doc. No. 640/2009, dated. 13-05-2009.

Finders of the said document may contact the undersigned within 7 days and hand over the same to the undersigned. Further, If, anybody/ any person/s/ Banks/Financial Institutions has/have any objection, claim, right, interest, dispute of whatsoever nature, in respect of the above said property, he/she/they may contact the undersigned with the documentary proof to substantiate his/her/their objection, claim, right, Title, interest, details of dispute/s within Seven (7) days from the date of the publication of this notice, failing which my Client will deem as if there were no objections/claims/details of disputes of anybody/ person/s and thereafter, no Claims or disputes will be entertained.

Sd/- **PRASADA RAO APKARI., ADVOCATE,**
Flat No. 103, Krishna Reddy Villa, Block B, H. No. 1-11-271/D1/1038, Gaganvihar Colony, Bhagawantapuram, Begumpet, Hyderabad:
email:advprasada.apkari@outlook.com;
**Mobile: 9582795964, 8106795964, 040-35941590**